# ఫారం-7

(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని వలె రూల్ (1) రూల్ 15 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యు (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్,/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ)

## రూఢీ ప్రకటన

ఫైలు నెం. ఎఫ్/72/2015, తేది: 01-08-2017.

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టరు నల్లగొండ గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన నల్లగొండ జిల్లాలో నల్గొండ మండలం, బుద్దారం గ్రామములో భూమి విస్తీర్ణం ఎ. 6.35 గుంటల పట్టా భూమి మరియు ప్రభుత్వ అసైన్డ్ భూమి ఎ. 3.11 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 10.06 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్ధం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు యందుగల ఉదయ సముద్రము లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ (U.S.L.I.S) డి-1 యల్.యం.సి. కి.మీ. 12.600 నుండి 13.000 మరియు 13.600 నుండి 14.868 మరియు 14.868 నుండి 15.800 వరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని నిర్ణయించినారు.

కావున నల్లగొండ జిల్లాలో నల్గొండ మండలం, బుద్దారం గ్రామం విస్తీర్ణము ఎ. 10.06 గుంటల గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన భూమి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు యందుగల ఉదయ సముద్రము లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ (U.S.L.I.S) డి-1 యల్.యం.సి. కి.మీ. 12.600 నుండి 13.000 మరియు 13.600 నుండి 14.868 మరియు 14.868 నుండి 15.800 నిమిత్తం అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

మండలం: నల్లగొండ గ్రామం: బుద్దారం

| సర్వే నెం./ భూమి స్వభావము హక్కు స్వభావము విస్తీర్ణము (ఎ. గుం.) | భూసేకరణ విస్తీర్ణం (ఎ. గుం.) | పట్టాదారు (ప)/అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి /భర్త పేరు | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 237 ఖుష్కి / పట్టా (ఖరిజా ఖాతా) 0.08 | 0.08 | సురిగి లింగమ్మ భర్త బిక్షమయ్య | -- |
| 241 ఖుష్కి / ప్రభుత్వ భూమి 3.11 | 0.15<br>0.31<br>0.29<br>0.22<br>0.12<br>0.13<br>0.09 | దొంగల క్రిష్ణయ్య తండ్రి వీరయ్య<br>పొడపంగ వెంకులు తండ్రి మల్లయ్య<br>బకరం సాయమ్మ భర్త యల్లయ్య<br>బకరం రాములు తండ్రి లచ్చయ్య<br>పెరిక హేమలత భర్త యాదయ్య<br>గాదెపాక మైసయ్య తండ్రి గోపయ్య<br>బకరం ముత్తయ్య తండ్రి లచ్చయ్య | 3 తాటి చెట్లు<br>8 తాటి చెట్లు<br>4 తాటి చెట్లు<br>--<br>1 తాటి చెట్టు<br>1 చింత చెట్టు<br>-- |
| 242 ఖుష్కి / పట్టా 1.22 | 0.31<br>0.31 | దొంగల వీరయ్య తండ్రి క్రిష్ణయ్య<br>దొంగల క్రిష్ణయ్య తండ్రి వీరయ్య | 6 తాటి చెట్లు<br>-- |
| 248 ఖుష్కి / పట్టా 3.04 | 3.04 | సుధాకర్ రెడ్డి మరియు ఇతరులు | -- |
| 249 ఖుష్కి / పట్టా 1.39 | 1.39 | సుధాకర్ రెడ్డి మరియు ఇతరులు | 1 తాటి చెట్టు |
| 250 ఖుష్కి / పట్టా 0.02 | 0.02 | శేఖర్ రెడ్డి తండ్రి ... | -- |
| మొత్తం | 10.06 | | |

సెక్షన్ 15 ( కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన ( డిక్లరేషన్) జారీ చేయనైనది.

సేత్వార్ క్రమం ఈ గ్రామములో యున్న భూమి మొత్తం విస్తీర్ణం ఎ.2361.07 గుంllలు. అందులో కేవలం ఎ.10.06 గుంllలు మాత్రమే కాలువ నిర్మాణం కొరకై ప్రతిపాదించనైనది. భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం పోగా ఇంకనూ ఎ.2351.01 గుంllలు మిగిలి యున్నది. అట్టి భూమిలో వివిద పంటలతో సేద్యం చేయుచున్నారు. గ్రామములోని మొత్తం భూమిలో ప్రస్తుతం సేకరించబడు భూమి అతి తక్కువ పరిమాణం, కేవలం 0.426% శాతం మాత్రమే. కావున ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితం కాలేదు, నిర్వాసితులూ కాలేదు. కావున సెక్షన్ 31 ( కేంద్ర చట్టం 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరం లేదు.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, అ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూన ప్రత్యేక ఉప కలెక్టరు, ఎ.యం.ఆర్. ప్రాజెక్టు, యూనిట్-4, నల్లగొండ నందు కార్యాలయపు పనివేళలనందు చూసుకోనవచ్చును.

ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే),
ఏ.యం. ఆర్.పి, యూనిట్.-4,
నల్లగొండ.

సంయుక్త కలెక్టర్
నల్లగొండ

జిల్లా కలెక్టర్
నల్లగొండ